


# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ **వార్త** తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ **వార్త** తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 18-12-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 197 పేజీలు: 4 వెల : రూ.7

## అరెస్టులు కాదు..
# అవగాహనకే ప్రాధాన్యం

* నవసమాజ స్థాపనలో.. విద్యార్థులు కీలకం * మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి * విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి * విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి * 1972కు ఫిర్యాదు చేసి.. డ్రగ్స్‌ను అడ్డుకోండి * ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి * శ్రీ శివానీలో 'సంకల్పం' * ఉత్సాహంగా విద్యార్థుల నృత్యాలు

**శ్రీకాకుళం, డిసెంబరు 17(వార్త):** మాదక ద్రవ్యాలకు నియంత్రణకు అరెస్టుల కంటే అవగాహన కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నాం.. యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది.. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ చేయిచేయి కలిపి పోలీసులతో పని చేయాల్సిన అవసరం ఉంది.. అని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి అన్నారు. మంగళవారం చిలకపాలెం శ్రీ శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సంకల్పం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. విద్యార్థి దశలోని సత్ప్రవర్తనతో నడుచుకొని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. తల్లిదండ్రుల కలలు సాకారాన్ని చేసే విధంగా మంచి నడవడితో నడుచుకొని ఆ దిశగా జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. నవ సమాజ స్థాపనలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమని తెలిపారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం తీర్చిదిద్దడంలో యువత పాత్ర చాలా కీలకమన్నారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ సంబంధించిన సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయలని కోరారు. స్థానికంగా కళాశాల పరిసరాలలో ఎటువంటి గంజాయి విక్రయాలు జరిగినట్లయితే కళాశాలలో ఏర్పాటు చేస్తున్న పోలీస్ డ్రాప్ బాక్సుల్లో వేసి సమాచారం అందజేయాలన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం వలన చాలా కుటుంబాలు, యువత నాశనమవుతున్నారన్నారు. సమాజానికి హాని కలిగించే మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయన్నారు. జిల్లా పోలీసుశాఖ యువతలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు మంచి ఉద్దేశంతో 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం ఈగల్ టాస్క్ ఫోర్స్, డ్రగ్స్ వద్దు బ్రో మాదక ద్రవ్యాలు వలన కలిగే అనర్థాలు తెలిపే ప్రత్యేక గోడ పత్రికలను డీఐజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ, శివానీ గ్రూప్ ఆఫ్ కాలేజ్ జాయింట్ సెక్రటరీ దుర్గా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ దుర్గా ప్రసాద్ రాజు, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, డీఎస్పీ వివేక ఆనంద్, సీఐలు అవతారం, ఇమ్మాన్యువల్ రాజు, ఈశ్వరరావు, పైడిపు నాయుడు, ఇతర అధికారులు ప్రతినిధులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.





### మరో నలుగురికి కోసం గాలింపు

* మొత్తం 11 మందిలో పోలీసుల అదుపులో ఏడుగురు
* పాత్రధారులు, సూత్రధారులపై రహస్యంగా విచారణ

### ఐకమత్యానికే ప్రతీకలు..
### పోలీస్ క్రీడలు

* క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదు
* క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి
* విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి
* ఉత్సాహంగా జిల్లా పోలీసు ఉద్యోగుల క్రీడా పోటీలు

లోపలి పేజీల్లో..



# ముంచుకొస్తున్న మరో తుఫాన్

* జిల్లాలోని పలుచోట్ల మోస్తరు వర్షం
* రెండు రోజులు వర్షాలు పడే అవకాశం
* ఆందోళనలో అన్నదాతలు
* ధాన్యం కుప్పలు వేసుకుంటున్న రైతులు
* జిల్లాలో పడిపోయిన ఉష్ణోగ్రతలు
* చలికి వణుకుతున్న సిక్కోలు

**శ్రీకాకుళం, డిసెంబర్ 17 (వార్త):** వరుస తుపాన్లు అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పదిరోజుల కిందట వచ్చిన తుపాను నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతులకు మరో అల్పపీడనం కలవరపెడుతోంది. మంగళవారం రాత్రి నుంచి జిల్లాలో మోస్తరు వర్షం కురుస్తోంది. గురువారం కూడా వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కోతలు కోసిన వరి పనను కుప్పలు పోసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. బంగాళఖాతంలో అల్పపీడనం కారణంగా మంగళవారం ఉదయం నుంచి చల్లటి గాలులు వీచాయి. దీంతో చలి పెరిగింది. ఉష్ణోగ్రతలు పడిపోయాయి. సాయంత్రం నుంచి జిల్లా వ్యాప్తంగా జల్లులు పడ్డాయి.

**అప్రమత్తంగా ఉండండి:జేసీ**

మరో నాలుగు రోజుల వరకు జిల్లాలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జేసీ ఫర్మా నహ్మద్ ఖాన్ సూచించారు. ప్రస్తుతం జిల్లాలో నూర్పులు పూర్తయి ధాన్యం, సేకరణ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. వర్షం వలన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు ప్రతి మండలంలో 100 టార్పాలిన్లు మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో ఉంచామన్నారు. రైతులు వారి అవసరం మేరకు వారి మండల వ్యవసాయ అధికారి ద్వారా తాసిల్దార్‌కు తెలియజేస్తే సంబంధిత రైతు సేవా కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందజేస్తారన్నారు. తాత్కాలికంగా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి దగ్గర్లో ఉన్న ప్రభుత్వ భవనాలు, మార్కెట్ యార్డులను రైతులు ఉపయోగించుకోవాలన్నారు.

జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

బుధవారం 18 డిసెంబర్ 2024

జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## కేంద్ర మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 17 (వార్త):** కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు అయితం జ్యోతీష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేశఖ్యాతిని ఇనుమడింపజేసిన రామ్మోహన్‌నాయుడు మరింతగా ఎదగాలని, ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.







జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జాతీయ స్థాయి పోటీలకు పలాస విద్యార్థి

**పలాస, డిసెంబరు 17 (వార్త):** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాల పదో తరగతి విద్యార్థి బడే తిరు మల 68వ జాతీయస్థాయి అండర్-17 ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దాశరథి తెలిపారు. ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో ఈ నెల 21 నుంచి 24 వరకు పోటీలు జరుగనున్నాయని పేర్కొన్నారు. విద్యార్థితోపాటు మంచి శిక్షణనిచ్చిన వ్యాయామోపాధ్యా యులు పి.తవిటయ్య, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావును పాఠశాల హెచ్‌ఎం, అలాగే ఇన్‌చార్జి హెచ్‌ఎం బి.చిట్టిబాబు, ఎస్‌ఎంసీ చైర్మన్ కె.తాతయ్య పాఠశాల సిబ్బంది అభినందించారు.

# రెండు మండలాలుగా విడదీయండి

● మొగదాలపాడు సమస్య పరిష్కరించాలి ● ఎల్‌పీఎం నెంబర్లకు రైతులు రుసుం చెల్లించనవసరం లేదు ● రెవెన్యూ మంత్రికి ఎమ్మెల్యే గొండు శంకర్ వినతి ● సానుకూలంగా స్పందించిన రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్ ● కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్




**శ్రీకాకుళం టౌన్, డిసెంబరు 17 (వార్త):** శ్రీకాకుళం రెవెన్యూ మండలంలో పని భారం అధికంగానుండడంతో అర్బన్, రూరల్ రెండు మండలాలుగా విభజించాలని కోరుతూ రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి అందించామ ని, దానికి మంత్రి సానుకూలంగా స్పందించారని శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన రెవెన్యూ సమావేశంలో శ్రీకాకుళం నియోజకవర్గ సమస్యలను మంత్రి సత్యప్రసాద్‌కు మంగళవారం ఎమ్మెల్యే వివ రించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, మొగదాల పాడును రెవెన్యూ విలేజ్‌గా మారుస్తూ మ్యాప్ సిద్ధం చేయాలని మంత్రి కోరగా, దానికి కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మె ల్యే చెప్పారు. వీటితో ఎల్‌పీఎం నెంబర్లతో సబ్ డివి జన్ చేసేందుకు రైతుల నుంచి రూ.550 వసూలు చేస్తున్నారని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే శంకర్ తీసుకు వెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ ఎల్‌పీఎం నెంబర్లకు రైతులెవరూ ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారని, పూర్తిగా ఉచితంగా రైతులకు ఎల్‌పీఎం నెంబర్లు ఇస్తామని చెప్పారని ఎమ్మెల్యే శంకర్ అన్నా రు. మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన అన్ని అంశాలపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కా రానికి చొరవ చూపడం పట్ల రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఎమ్మెల్యే శంకర్ కృత జ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు నియోజకవర్గ నాయకు లు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# 21ఏ భూ సమస్యలు పరిష్కరించండి

* ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ * రెవెన్యూ మంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలు







**ఆమదాలవలస, డిసెంబరు 17 (వార్త):** నియోజక వర్గం పరిధిలో ఇనాం భూములు, భక్తుల భూములు ఉన్నాయని, ఆమదాలవలస మండలం తోటాడ గ్రామ రెవెన్యూ పరిధిలోని 21ఏ భూము లు, బావాజీ మఠం భూముల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం విశాఖపట్నం కలెక్టర్ ఆఫీస్‌లో రీజనల్ రెవెన్యూ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే రవికుమార్ పాల్గొని మాట్లాడారు. తోటాడ రెవెన్యూ పరిధిలో 21 ఏ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. రికార్డుల సరిచేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 21ఏలో 137 ఎకరాలకు పైగా బాబాజీకి చెందిన భూమి భూమి ఉందని చెప్పారు. రైతులకు 70 శాతం పట్టాలిచ్చి మిగతా భూమిని ప్రభుత్వం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. నెల్లిపర్తి బీఆర్ నగర్ ప్రాంతాల్లో రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా పడ్డాయని దీంతో రైతుల ఇబ్బందులు పడుతున్నారని రికార్డులు సరిచేయాలని కోరారు. నియోజకవర్గంలో అసైన్డ్ భూములు, చెరువులు, పోరంబోకు భూములు అన్యాక్రాంతమవుతున్నాయని వాటిని తక్షణమే ఆక్రమణదారుల నుండి విడిపించాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు.

## రిటైర్డు ఉద్యోగులు ప్రశాంత జీవనం సాగించాలి

●విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ధర్మారావు



**పొందూరు, డిసెంబరు 17 (వార్త):** పదవీ వరమణ చేసిన ఉద్యోగులు తమ కుటుంబాలతో ప్రశాంత జీవనం సాగించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అంకం ధర్మారావు అన్నారు. జాతీ య విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక పట్టుశాలి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత విశ్రాంతి ఉద్యోగుల ఆశాజ్యోతి డీకే.నకరా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని బెనిఫిట్లు సకాలంలో అందుతాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులను దుశ్శాలువతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ప్రతినిధి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వికాస్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జి.తిరుమలేశ్వరరావు, లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎర్రా మల్లిబాబు, సంఘ ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి సూర్యప్రకాశరావు, సంఘ ప్రతినిధులు దండా సూరిబాబు, బి.సూర్యనారాయణ, కాళ్లకూరి శాంతారాం, బొడ్డేపల్లి జనార్ధనరావు, అల్లంశెట్టి చంద్రశేఖరరావు, ఆట్ల మణిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం రూపుమాపేందుకు చర్యలు

**హిరమండలం, డిసెంబరు 17 (వార్త):** పేదరికం రూపుమాపేందు కు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎంపీడీవో రఘుపాత్రుని కాశీప్రసాదరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శు లు, సచివాలయ సిబ్బందికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్ష ణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సుస్థిర అభి వృద్ధి లక్ష్యాల్లో పెరుగుతున్న అసమానతలు, జీవన వైవిధ్యం పురోగతికి ముప్పు కలిగించే అంశాలపై ఆయన వివరించారు. పేదరికం నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ, జీవన ప్రమా ణాల పెంపు లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచే యాలని ఆయన సూచించారు. ఈయనతో పాటు మండల విస్తరణాధికారి గోవిందరా వు తదితరులున్నారు.



## పురుగుల మందుతాగి ఆత్మహత్య

**జలుమూరు/పోలాకి, డిసెంబర్ 17 (వార్త):** జలుమూరు మండలం పర్లాం గ్రామానికి చెందిన కొరికాన కృష్ణారావు (50) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసవడంతో భార్య, పిల్లలు కొంతకాలంగా ఆయనకు దూరంగా ఉంటున్నారు. మనస్తాపానికి గురైన ఆయన సోమవారం రాత్రి మద్యం మత్తులో పురుగు మందు తాగాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఆయనకు భార్య లక్ష్మి, కుమారుడు దుర్గాప్రసాద్, కుమార్తె రాధమ్మ ఉన్నారు. సోదరుడు అప్పలస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**పోలాకి, డిసెంబర్ 17 (వార్త):** నరసన్నపేట పట్టణం జోగిపేట కూడలిలో నివాసముంటున్న నారాయణశెట్టి భవానీ (34) భర్త శ్రీధర్‌తో కలసి ద్విచక్రవాహనంపై ఈనెల 15న పోలాకి మండలం రాజారాంపురం సముద్ర తీరానికి వెళ్లారు. ముందుగా స్థానిక జీసీ హోమ్‌లో వైశ్య సంఘ పికినిక్‌కు హాజరైన వారు అనంతరం రాజారాంపురం బయలు దేరి వెళ్లారు. పోలాకి సమీపంలో భవానీకి ఫోన్ రావడంతో ఆమె ఫోన్‌లో మాట్లాడుతూ అదుపు తప్పి ద్విచక్రవాహనంపై నుంచి కింద పడిపోయింది. తీవ్ర గాయాలైన ఆమెను వెంటనే నరసన్నపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. భర్త శ్రీధర్ బంగారు వ్యాపారి కాగా, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## పోలీసుల అదుపులో నిందితుడు

**ఆమదాలవలస, డిసెంబర్17 (వార్త):** గాజులకొల్లివలస సమీపంలోని ఆర్‌ఆర్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి దామోదర పద్మ(35)ని హత్య చేసి పరారైన సొండి సురేష్‌ను మంగళవారం ఆమదాలవలస పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆర్‌ఆర్ కాలనీ సమీపంలోని సంగమేశ్వర స్వామి కాలనీ కొండపై నిందితుడిని గమనించారు. అతను పారిపోతుంటే పోలీసులు వెంటపడ్డారు. వారిపై రాళ్లతో దాడి చేసి, కొండలో దాక్కున్నాడు. 30 మంది పోలీసులు అతని కోసం గాలించగా అదే కాలనీలో అమ్మవారి దేవాలయం సమీపంలోని ఓ గృహంలో నక్కివున్న సురేష్‌ను పోలీసులు పట్టుకున్నారు.

## రెవెన్యూ సదస్సులతో రైతులకు మేలు

**హిరమండలం, డిసెంబరు 17(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంద ని తహసీల్దార్ ఎన్.హనుమంతరావు సూచించారు. మండలంలోని భగీరథపురంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ, గ్రామాల్లో రైతుల భూసమస్యలు పేరుకుపోయాయని, వాటిని సత్వరమే పరిష్కరించటం జరుగుతుందన్నారు. భూ రికార్డుల్లో ఎటువంటి తప్పులున్నా తగిన ఆధారాలతో సమర్పించాలని, రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండల రెవెన్యూ పరిశీలకులు ఎం.ఉమాశంకర్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## రిటైర్డు ఉద్యోగుల సలహాలు, సూచనలు కీలకం

● వక్తల వెల్లడి ● ఘనంగా విశ్రాంత ఉద్యోగుల సమావేశం ● ఏడుగురికి సన్మానం

**హిరమండలం, డిసెంబరు17 (వార్త):** విశ్రాంత ఉద్యోగుల సలహాలు, సూచన లు కీలకమని ఎంఈవో కె.రాంబాబు, ఎస్బీఐ, ఏపీజీవీబీ మేనేజర్లు షణ్ముఖరావు, శేఖర్‌రెడ్డి సూచించారు. సత్యసాయి కళ్యాణ మండపంలో మంగళవారం జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం మండల విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు కొర్ను సింహాచలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగుల సలహాలు ఎంతో కీలకమన్నారు. అలాగే విశ్రాంత ఉద్యోగులు పింఛన్ పొందటం హక్కు అని, దీనిని రద్దు చేసే అధికారం ఏఒక్కరికీ లేదని చారిత్రాత్మక తీర్పునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. విశ్రాంత ఉద్యోగులకు బ్యాంక్‌ల్లో తొలుతగా సేవలందజేసి ప్రాధాన్యత చూపుతామని వారు సూచించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం పూర్వపు అధ్యక్షుడు కె.మల్లేశ్వరరావు మాట్లాడుతూ, సంఘం అభివృద్ధి ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. విధిగా సంఘానికి సంబంధించిన చందాలను విధిగా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ కార్యదర్శి అర్జున పాణిగ్రహి తదితరులు పాల్గొన్నారు.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

## పెన్షనర్ల హక్కుల బాధ్యత ప్రభుత్వానిదే

**శ్రీకాకుళం టౌన్, డిసెంబరు 17 (వార్త):** విశ్రాంత ఉద్యోగులకు గౌరవప్రదమైన జీవితం అందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని 'ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసి యేషన్' అధ్యక్ష కార్యదర్శులు దొంతం పార్వతీశం, మణికొండ ఆది నారాయణమూర్తి పేర్కొన్నారు మంగళవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో 'పెన్షనర్స్ డే సందర్భంగా జరిగిన వివిధ కేంద్ర, రాష్ట్ర, ప్రైవేట్ సంస్థల విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో వారు మాట్లాడారు. పెన్షన్ దయాభిక్ష కాదు, ఉద్యోగుల హక్కు అని, 1982లో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని గుర్తు చేశారు. దీనికి విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పెన్షన్ ప్రయోజనాలను వ్యతిరేకంగా ఉందన్నారు. ఇ.పీ.ఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ తొమ్మిది వేలు, కరువు భత్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## పతకాలతో తిరిగి రండి

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 17 (వార్త):** కాకినాడ జిల్లా పిఠాపురం వేదికగా ఈనెల 19 నుంచి జరుగనున్న రాష్ట్ర సీనియర్ బాక్సింగ్ పోటీలలో శ్రీకాకుళం జిల్లా పురుషుల జట్టు సత్తా చాటాలని వ్యాపారవేత్త, ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు ఆకాక్షించారు. మంచి ప్రతిభ కనబరిచి పతకాలతో తిరిగి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బాక్సింగ్ కోచ్ ఉమామహేశ్వరరావు, బాక్సింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు

## గంజాయి అక్రమ రవాణాను
# అడ్డుకోండి

* సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలకు పాల్పడితే కేసులు
* విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి
* ఒకటో పట్టణ పీఎస్ తనిఖీ

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 17 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలో గంజాయి, అక్రమ రవాణా క్రయవిక్రయాలు పూర్తిస్థాయి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి అన్నారు. మంగళవారం శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ, గ్రేవ్ కేసులు ఎన్డిపిఎస్, సైబర్ క్రైమ్, మహిళలు, చిన్నారాలపై జరిగిన దాడులు, హత్యా నేరాలపై ఆరా తీశారు. అలాగే పట్టణ పరిధిలో ఉన్న సచివాలయం మహిళా పోలీసులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ నగదును సంపాదించాలని అత్యాశకు పోయి సైబర్ నేరాగాల చేతిలో మోసపోవద్దని సూచించారు. ఇప్పటికే సైబరు నేరాలపై 19 కేసులు నమోదయ్యాయని వాటిని పూర్తి స్థాయిలో దర్యాప్తు పూర్తి చేస్తున్నామన్నారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు రహిత ఆంధ్రప్రదేశ్ గా రూపొందించేందుకు పోలీస్ యంత్రాంగం ఈగల్ టాస్క్ ఫోర్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు గాను కళాశాలలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై సంకల్పం పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో సుమారు 41 ఎకరాల గంజాయి సాగును గుర్తించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, క్రయ విక్రయాలు పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. వార్షిక తనిఖీలలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, శ్రీకాకుళం పట్టణ డీఎస్పీ సిహెచ్ వివేకానంద, పైడిపు నాయుడు, ఎస్సై హరికృష్ణ ఉన్నారు.



# థాంక్యూ సీఎం సార్



* ఫలించిన ఎమ్మెల్యే శంకర్ కృషి * శ్రీకాకుళం టు ఆమదాలవలస రోడ్డు నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు * హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు
* ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం టౌన్, డిసెంబర్ 17 (వార్త):** జిల్లాలో ఎంతో కీలకమైన శ్రీకాకుళం ఆమదాలవలస రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. గత వైసిపి ప్రభుత్వంలో ఈ రోడ్డు నిర్మాణం పనులు నిధులు మంజూరు కాక సగంలో ఆగిపోయాయి. దీని కారణంగా అనేకమంది ప్రాణాలను కోల్పోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ రోడ్డును ఎలాగైనా పూర్తి చేయాలని పట్టుదలతో కృషిచేసిన ఎమ్మెల్యే గొండు శంకర్ కృషి ఎట్టకేలకు ఫలించింది. గతంలో ఈ రోడ్డు నిర్మాణానికి ఆరు కోట్ల రూపాయలు అందించిన సీఎం చంద్రబాబు నాయుడు, తాజాగా మరో 10 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తనకు అవకాశం ఇచ్చిన ప్రతిసారి ఈ రోడ్డు విషయంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తూనే ఉన్నారు. కూటమి ప్రవృత్తం ఏర్పడిన ఆరు నెలల్లోనే 16 కోట్ల రూపాయలు రోడ్డు నిర్మాణానికి విడుదల కావడం పట్ల ఎమ్మెల్యే శంకర్ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.




### కేంద్రమంత్రి జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి


కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జన్మదినోత్సవ వేడుకలను బుధవారం ఉదయం ఏడు రోడ్లు కూడలిలోని ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం నియోజకవర్గంలో నలుమూలల నుండి కూటమినాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గార మండలం, రూరల్, శ్రీకాకుళం నగరంలో స్థానిక నాయకులు వారి వారి ప్రాంతాలలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించాలన్నారు.

## ఎచ్చెర్ల మండల నీటి వినియోగదారుల సొసైటీ ఏకగ్రీవం

* చైర్మన్‌గా పంచిరెడ్డి కృష్ణారావు, వైస్ చైర్మన్‌గా చిగిలిపల్లి శ్రీనివాసులు



**ఎచ్చెర్ల, డిసెంబర్ 17 (వార్త):** ఎచ్చెర్ల మండల నీటి వినియోగదారుల సొసైటీ చైర్మన్‌గా పంచిరెడ్డి కృష్ణారావు (పొన్నాడ గ్రామం) వైస్ చైర్మన్‌గా చిగిలిపల్లి శ్రీనివాసులు (పూడివలస గ్రామం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు మరి కొంత మంది సభ్యులను ఎన్నుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని పొన్నాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ స్కూల్ లో జరిగిన ఎచ్చెర్ల మండల నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు, శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధిలో రైతుల సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం చొరవతో పంటలకు సకాలంలో నీటి విడుదలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మండల నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడానికి సహకరించిన టీడీపీ పార్టీ పెద్దలుకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఎన్నికల అధికారిగా మందుల లావణ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బెండి మలేషు, ప్రధాన కార్యదర్శి వావిలపల్లి రామకృష్ణ, పూడివలస మాజీ సర్పంచ్ గొలివి గోవిందరావు, సీనియర్ నాయకులు పంచిరెడ్డి సత్యనారాయణ, రుప్ప రమేష్, పప్పల రమణ, యాదవ సంఘం నాయకులు కోరాడ అప్పారావు, గోపికృష్ణ ప్రసాద్, మండల పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మరో నలుగురికి కోసం గాలింపు

* మొత్తం 11 మందిలో పోలీసుల అదుపులో ఏడుగురు
* పాత్రధారులు, సూత్రధారులపై రహస్యంగా విచారణ

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 17 (వార్త):** టీడీపీ పలాస పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజును హత్య చేసేందుకు కుట్ర చేసిన వారిలో మొత్తం 11 మంది ఉన్నట్టుగా తెలిసింది. వారిలో ఏడుగురు జిల్లా పోలీసుల అదుపులో ఉండగా, మరో నలుగురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. టెక్కలి సమీపంలో ముగ్గురు బిహార్ బ్యాచ్‌ను పట్టుకుని పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా ఈ కుట్రలో ఎవరు సూత్రధారులు, ఎవరు పాత్రధారులు అన్నది ఒక్కొక్కటిగా బయటకు వస్తోందని సమాచారం. మందస మండలానికి చెందిన ఇద్దరు, చిన్నబడాంకు చెందిన ఇద్దరిని పోలీసులు రహస్యంగా విచారిస్తున్నట్టు బయట గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో నలుగురి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే చిన్నబడాం గ్రామానికి చెందిన కూర్మాపు ధర్మారావు, కోట శ్రీను, మందస మండలం వర్ధరాజపురం గ్రామానికి చెందిన అంపోలు శ్రీనివాసరావు, జిల్లుండకు చెందిన రౌతు చందును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు ఆయా గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. జిల్లుండ గ్రామానికి చెందిన యువకుడు రౌతు చందు బిహార్ గ్యాంగ్‌లో ముగ్గురికి ఆశ్రయం కల్పించాడని, పలాస మండలం కోసంగిపురం జంక్షన్ సమీపన ఓ హెూటల్ వద్ద ఈ సుపారీ గ్యాంగ్ మద్యం తాగి రభస చేస్తుండగా పోలీసులు దృష్టిలో పడ్డారని వారిని తమదైనశైలిలో తనిఖీ చేయగా, నాటు తుపాకీతో పాటు మారణాయుధాలు కనిపించాయని అక్కడ కొందరు చెబుతున్నారు. అయితే పోలీసులు గాలిస్తున్న ఆ నలుగురు ఎవరన్నది ఇప్పటి వరకూ బయటకు రాలేదు. కొన్నేళ్లుగా ప్రశాంతంగా ఉన్న పలాస కాశీబుగ్గ జంట పట్టణంలో ఈ ఘటన ఇక్కడి ప్రజల్లో భయాందోళనకు గురిచేసింది.

జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

బుధవారం 18 డిసెంబర్ 2024




జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఐకమత్యానికి ప్రతీకలు..

* క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదు * క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి * విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి * ఉత్సాహంగా జిల్లా పోలీసు ఉద్యోగుల క్రీడా పోటీలు

# పోలీస్ క్రీడలు














శ్రీకాకుళం క్రైం, డిసెంబర్17 (వార్త): పోలీసు ఉద్యోగులలో ఐకమత్యానికి క్రీడలు ప్రతీకలుగా నిలుస్తాయని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి అన్నారు. ఎచ్చెర్ల పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వార్షిక జిల్లా పోలీసు స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2024 ప్రారంభ వేడుకల్లో విశాఖపట్నం రేంజ్ డీఐజీ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు ఈనెల 19 వరకూ కొనసాగుతాయి. జిల్లా పోలీసుశాఖకు చెందిన శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్లు, ఆర్మ్డ్ రిజర్వు, హెూంగార్డు విభాగానికి చెందిన ఐదు జట్లు వివిధ స్పోర్ట్సు అండ్ గేమ్స్ మీట్లో పోటీపడుతున్నాయి. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగులు శారీరకంగా దృఢత్వాన్ని కలిగి, మంచి ప్రవర్తనతో ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఉద్యోగరీత్యా పోలీసులు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న కారణంగా శిక్షణలో ఉన్న శారీరక సామర్థ్యాన్ని కొనసాగించడం కష్టంగా మారుతున్నదన్నారు. పోలీసులకు శారీరక సామర్థ్యంతోపాటు మానసిక ఉల్లాసం చాలా అవసరమని, వాటిని మెరుగుపర్చు కోవడానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి ఒత్తిడి తగ్గించుకునేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతుంది అని తెలిపారు. పోలీసుల ఆరోగ్యం, అత్యవసర మానసిక ఆనందాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసులకు ఎన్ని విధులు ఉన్నప్పటికీ వార్షిక క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన వృత్తి ధర్మాన్ని కాపాడగలమని గుర్తు చేశారు. సిబ్బంది చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు. జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బంది సంక్షేమ దృష్ట్యా అరోగ్య రక్ష పేరిట హెల్త్ చెక్ అప్ చేయించారన్నారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతీ గెలుపు, ఓటముల మధ్య చిన్న వ్యత్యాసం మాత్రమే ఉంటుందని, దాన్ని అధిగమించి, విజయం సాధించేందుకు అవసరమైన స్ఫూర్తిని ఈ క్రీడలతో ఉద్యోగులు పొందాలన్నారు. 2024 వార్షిక క్రీడలను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి గాలిలోకి శాంతికి చిహ్నం పావురాలు, బెలూన్లను ఎగురవేసి ప్రారంభించారు. పోలీస్ క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడాకారులు ఉత్సాహాన్ని నింపారు. పురుషుల 800 మీటర్ల పరుగు, పురుషులు, మహిళల 100 మీటర్ల పరుగు, టగ్గా పోర్ పందాల విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వార్షిక క్రీడా పోటీల ప్రారంభ వేడుకల్లో అదనపు ఎస్పీ కెవి రమణ, డీఎస్పీలు సీహెచ్ వివేకా ఆనంద్, ఎల్.శేషాద్రి, డి ప్రసాద్ రావు,డిఎస్పీ పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Shaik Sahid, printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Working Editor: Chowdari Pramod, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# వృత్తి విద్య కోర్సుల్లో నైరేడ్‌లో ఉచిత శిక్షణ

**వంగర, డిసెంబర్ 17(వార్త):** రాజాం జీఎంఆర్ నగర్‌లోని నైరేడ్‌లో మహిళలకు హెూమ్ నర్సింగ్, పురుషులకు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ఎం.రాజేష్ తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పిస్తామన్నారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పిస్తామ ని తెలిపారు. ఆసక్తి గలవారు 9014716255, 9491741129 , 98669 13371 సెల్ నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

# సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యపరచండి

**- డీఐజీ గోపీనాథ్ జట్టి**

**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పిలుపునిచ్చారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన టెక్కలి పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం, కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధులుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆయన మహిళా పోలీసులతో మాట్లాడుతూ డ్రగ్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దాలని కోరారు. ఆ దిశగా కళాశాలలు, పాఠశాలల్లో మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై సంకల్పం పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిజిటల్ అరెస్టుపై ప్రజలను చైతన్యపరచాలన్నారు. సైబర్ నేరాలపై 1930కు ఫిర్యాదు చేయించాలని తెలిపారు. ఆయన వెంట ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# సాంకేతికతో ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి




**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం 'హిస్టరీ, టూరిజం' విభాగం, జిల్లా ఎయిర్ ట్రావెల్స్ అసోసియేషన్ వారు సంయుక్తంగా "ఫస్ట్ ఫ్లైట్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు మాట్లాడుతూ టెక్నాలజీని అర్థం చేసుకుని, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. గౌరవ అతిథి సురంగి మోహనరావు మాట్లాడుతూ రైట్ సోదరుల కృషి ఫలితాన్ని మనం అనుభవిస్తున్నామని, భోగాపురంలో విమానాశ్రయం వస్తే జిల్లా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ముఖ్యఅతిథి నటుకుల మోహన్ మాట్లాడుతూ జిల్లాలో విమానం నడపగలిగిన వ్యక్తి 'గ్రంధి మిలాన్' అని తెలిపారు. కార్యక్రమంలో ట్రావెల్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ బాడాన దేవభూషణ్‌రావు, పొన్నాడ రవి కుమార్, ఎస్.ఎస్. ట్రావెల్స్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరావు, జిల్లా టూరిజం ఆఫీసర్ నారాయణరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, డాక్టర్ ఎం.రామజోగినాయుడు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రబీ పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 17(వార్త):** బిర్లంగి, తోటూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులకు రబీ అనుకూల పంటలు, యాజమాన్య పద్ధతులు, బీమా, ధాన్యం కొనుగోలు విధి, విధానాలను తెలిపారు. గురు, శుక్రవారాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఎక్కడైనా పొలంలో కోసిన చేను ఉంటే సంరక్షించాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లుకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్ రావు, వ్యవసాయ అధికారి టి.భార్గవి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# సఫాయి కర్మచారుల సంక్షేమంపై దృష్టి సారించండి

**-జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు పీపీ వావా**

**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** సఫాయి కర్మచారులకు సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు పీపీ వావా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లాకు విచ్చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, సఫాయి కార్మికులు, ఆయా సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సఫాయి కర్మచారుల సేవలు అమూల్యమైనవని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి కనీస వేతనాలు దక్కేలా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లలో కర్మచారులను నియమించాలని ఆదేశించారు. జిల్లాలో సఫాయి కర్మచారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సఫాయి కర్మచారుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ తమకు రుణాలు, ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.




కార్యక్రమంలో డీఆర్వో అప్పారావు, శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, సోషల్ వెల్ఫేర్ డీడీ విశ్వమోహన్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గడ్డమ్మ, జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా, జిల్లా పంచాయతీ అధికారి భారతీసౌజన్య, డీఎస్పీ ప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యకిరణ్, మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘాల నాయకులు తిరుపతిరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

**డిస్లడ్జింగ్ వాహనాల పరిశీలన**

ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సఫాయి కార్మికులకు ఇటీవల అందజేసిన డిస్లడ్జింగ్ (సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు) వాహనాలను వావా బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో ముఖాముఖిగా సంభాషించారు. అనంతరం వారికి ప్రత్యేక కిట్లను అందజేశారు.





# పేదరికం లేని సమాజమే ప్రభుత్వ ధ్యేయం

**మందస, డిసెంబర్ 17(వార్త):** పేదరికం లేని సమాజమే విజన్ 47లో ప్రభుత్వ ధ్యేయమని ఐటీడీఏ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మంగళవారం ఆయన మండల పరిషత్, మహిళా సమాఖ్య కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సుస్థిర మానవాభివృద్ధి సూచికలపై ఏర్పాటు చేసిన శిక్షణలో పాల్గొని మాట్లాడారు. పేదరికాన్ని అధిగమించడానికి జీవనోపాధి కార్యక్రమాల అమలుపై పలు సూచనలు చేశారు. విద్య, టెక్నాలజీని అందిపుచ్చుకుని సుస్థిరమైన అభివృద్ధి సాధిస్తేనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**పలాస, డిసెంబర్ 17(వార్త):** పలాస మండలంలోని కొబ్బరివూరు బస్ షెల్టర్ వద్ద మంగళవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు కాశీబుగ్గ పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 50 ఏళ్లు ఉంటాయని, ఫ్యాంట్, షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. షర్ట్ కాలర్‌పై క్లీన్‌టీడబ్ల్యూ టైలర్స్, సేలం అని ఉందన్నారు. కుడి చేతిపై పచ్చబొట్టు ఉందని, ఆ మృతదేహం ప్రస్తుతం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో ఉందని తెలిపారు. ఎవరైనా ఆచూకీ తెలిసిన వారు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ 6309990825కు సంప్రదించాలని సూచించారు.

# పంచాయతీలను ప్రగతిపథంలో నడిపించాలి

**వంగర, డిసెంబర్ 17(వార్త):** పంచాయతీలను ప్రగతిపథంలో నడిపించాలని, ఎంపీపీ యు.సురేష్‌ముఖర్జీ, జడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన్‌రావు అన్నారు. మంగళవారం వారు వంగర మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సుస్థిర మానవాభివృద్ధి సూచికల శిక్షణలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామాన్ని పేదరికం లేని గ్రామంగా అందరం కలిసికట్టుగా పనిచేని తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ కె.నాగరాజు, డిజిటల్ ట్రైనింగ్ మేనేజర్ ఎస్.లోకనాథం, ఎంపీడీవో ఎల్.త్రినాథరావు, ఈవోపీఆర్డీ కె.రామారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతి సేద్యం ఆరోగ్యానికి మేలు

**వంగర, డిసెంబర్ 17(వార్త):** ప్రకృతి సేద్యం ఆరోగ్యానికి మేలు అని వంగర మండల ప్రకృతి వ్యవసాయ ఇన్‌చార్జి ఆర్నిపల్లి సింహాద్రినాయుడు తెలిపారు. మంగళవారం ఆయన ప్రకృతి సేద్యంలో పండించిన ఆకుకూరలు, కాయగూరలతో కూడిన స్టాల్స్‌ని వంగరలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులతో మానవ జీవన ప్రమాణం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కింజంగి ప్రకృతి సేద్యం రిసోర్స్‌పర్సన్ వేమిరెడ్డి పోలినాయుడు, రైతులు పాల్గొన్నారు.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** ఏపీఎస్ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ నందు హెవీ డ్రైవింగ్ శిక్షణకు గాను లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయ్‌కుమార్ కోరారు. ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ శిక్షణలో 16 మందికే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఫీజు, ఇతర వివరాల కోసం 7989723505, 7382 923293 సెల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.




## కైజాన్‌లో కేంద్రమంత్రి రాము పుట్టినరోజు వేడుకలు

**మందస, డిసెంబర్ 17(వార్త):** కొర్రాయిగేటు వద్ద గల కైజాన్ పాఠశాలలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భారీ చిత్రపటాన్ని పాఠశాల విద్యార్థులు రూపొందించి అభిమానాన్ని చాటుకున్నారు. స్టుడెంట్స్ వింగ్స్ ఆధ్వర్యంలో పలుకార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బత్తిన్ తారక్, సార నిరంజన్, శాలిన కిరణ్, ఎలమంచి సోమేష్, కొల్లి కిరణ్, బత్తిని ఉదయ్, కిరణ్, పులారి దిలీప్, గన్య ధర్మ, దల్లి లోకనాథం, పులారి ప్రశాంత్, వినోద్ పాల్గొన్నారు.

## రాజులగుమ్మడ నీటిసంఘం చైర్మన్‌గా పార్థసారథి



**వంగర, డిసెంబర్ 17(వార్త):** రాజులుగుమ్మడ నీటి సంఘం చైర్మన్‌గా ఆలుబిల్లి పార్థసారథి, ఉపాధ్యక్షుడిగా పల్ల పాపినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామచంద్రరావు, తహసీల్దార్ డి.ధర్మరాజు తెలిపారు. మంగళవారం రాజులగుమ్మడ పాఠశాలలో ఈ ఎన్నిక నిర్వహించారు. విజేతలను టీడీపీ నేతలు బొత్స వాసుదేవరావునాయుడు, పిన్నింటి మోహనరావు, పైల వెంకటరమణ, యలకల దుర్గబాబు, ఉదయాన మురళీకృష్ణ, లచ్చుభక్త కృష్ణమూర్తి, రవి కుమార్ మజ్జి గణపతిరావు సత్కరించారు. కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ ద్వారపురెడ్డి ధనుంజయనాయుడు, పైన శ్రీనివాసరావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం



**మందస, డిసెంబర్ 17(వార్త):** ఐకమత్యంతోనే సమస్యలు పరిష్కరించుకోగలమని పలువురు వక్తలు అన్నారు. జాతీయ పెన్సనర్ల డే మంగళవారం మందసలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్సనర్ల సంఘం భవనంలో మండల పింఛనుదారుల ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు గుంట కేశవరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల సాధనకు రిటైర్డ్ ఉద్యోగులంతా ఏకంగా ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భగా పెన్షనర్ల పితామహుడు ధర్మస్వరూప్నకరా చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. జి.వెంకటస్వామి, సీహెచ్ మోహనరావు, సింహచల మాలికోలను దుశ్శాలువలతో సన్మానించారు. జి.సాంబమూర్తి, శిస్టు నవీన్‌చంద్ర, అంపోలు త్రినాథరావు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వి.నారాయణరావు, మజ్జి బాబూరావు, కొర్ల వాసుదేవరావు, దువ్వు రామారావు, కొర్ల పాపారావు, జీపీ మహాపాత్రో, వి.అబిమన్యు, కె.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## అరసాడలో మంచినీటికి ఇక్కట్లు

**వంగర, డిసెంబర్ 17(వార్త):** వంగర మండలం అరసాడ మజ్జి వీధిలో ఉన్న మంచినీటి బోరు మరమ్మతులకు గురైంది. ఈ బోరు పాడైందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. దీంతో తాము మంచి నీరు దొరక్క అల్లాడుతున్నామని వారు వాపోయారు. తక్షణమే బోరు బాగు చేసి నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని వారు కోరారు.



# మత్స్యకారులెవ్వరూ చేపల వేటకు వెళ్లొద్దు

**- మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు**



**వజ్రపుకొత్తూరు, డిసెంబర్ 17 (వార్త):** ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారే అవకాశాలు ఉన్నాయని, మత్స్యకారులు ఎవరూ కూడా సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ కొండ నాగరాజు సూచించారు. ముఖ్యంగా బోట్లు, వలలు, తెప్పలు ఇతర పరికరాలు సురక్షిత ప్రాంతానికి తరలించాలని ఆయన కోరారు. ఈనెల 24వరకు ఈ తుఫాన్ ప్రభావం ఉంటుందని, గ్రామాల్లోని మత్స్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమాచారాన్ని తహసీల్దార్ కార్యాలయానికి తెలియజేయాలన్నారు.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**ఇచ్ఛాపురం:** రాబోయే మూడు రోజుల్లో భారీవర్షాలు పడే అవకాశం దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వెంకట్రావు సూచించారు. వరి పంట కోతలు వాయిదా వేయాలని కోరారు. ఎవరైనా వరి పంట కోసేస్తే, సంరక్షించుకోవాలన్నారు.

# శ్రీకాకుళాన్ని అర్బన్, గ్రామీణ మండలాలుగా విడదీయండి

**- మొగదాలపాడును రెవెన్యూ విలేజ్‌గా గుర్తించండి**

**- రెవెన్యూ మంత్రికి ఎమ్మెల్యే గొండు శంకర్ వినతి**

**- సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** శ్రీకాకుళం రెవెన్యూ మండలంలో పని భారం అధికంగా ఉండడంతో అర్బన్, రూరల్ మండలాలుగా విభజించాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కోరగా ఆయన అంగీకరించారు. విశాఖపట్నంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మొగదాలపాడును రెవెన్యూ విలేజ్‌గా మారుస్తూ మ్యాప్ సిద్ధం చేయాలని కోరారు. ఎల్‌పీఎం నెంబర్లతో సబ్ డివిజన్ చేయడానికి రైతుల నుంచి రూ. 550 వసూలు చేస్తున్నారని తెలపగా, వెంటనే స్పందించిన మంత్రి.. ఎల్‌పీఎం నెంబర్ల కోసం రైతులెవ్వరూ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని స్పస్టం చేశారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లిన అన్ని అంశాలపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంపై ఎమ్మెల్యే శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# నేటి నుంచి డిపార్ట్‌మెంటల్ టెస్ట్

**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** శాఖాపరమైన పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 23 వరకు జిల్లాలో జరిగే ఈ పరీక్షలకు 3 కేంద్రాలను ఏపీపీఎస్సీ ఏర్పాటు చేసిందన్నారు. శ్రీ శివాని ఇంజనీరింగ్, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కోర్ టెక్నాలజీస్ (నరసన్నపేట) కళాశాలల్లో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రథమచికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులకు ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. సర్వీసు రూల్స్ పుస్తకాలు మాత్రమే తీసుకురావాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలకు గంట ముందే అభ్యర్థులు చేరుకోవాలని, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని సూచించారు. ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈ పరీక్షలకు 1831 మంది ఉద్యోగులు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఎం. అమ్మాజీ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ చక్రవర్తి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీకాంత్, సీఐ దేవర కొండ ప్రసాద్, శాఖల అధికారులు, సిబ్బంది, ఆయా కళాశాలల ప్రతినిధులు, సెక్షన్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



# పెన్షనర్ల హక్కుల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** విశ్రాంత ఉద్యోగులకు గౌరవప్రదమైన జీవితం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని 'ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్' అధ్యక్ష, కార్యదర్శులు దొంతం పార్వతీశం, మణికొండ ఆదినారాయణమూర్తి అన్నారు. మంగళవారం పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన వివిధ కేంద్ర, రాష్ట్ర, ప్రైవేట్ సంస్థల విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పెన్షన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. అందరికీ ఓపీఎస్ అమలుచేయాలని కోరారు.

ఈపీఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ తొమ్మిది వేలు, కరువు భత్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమా వే శంలో వివిధ శాఖల ప్రతినిధులు తమ సమస్యలపై మాట్లాడారు. ఇటీవల మంృణించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు వీరభద్రస్వామికి సంతాపం తెలిపారు. పెన్షనర్ల సమస్యలపై ఫిబ్రవరి 26న పెద్ద స్థాయిలో విశ్రాంత ఉద్యోగుల సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.





## సుడా చైర్మన్‌కు ఘన స్వాగతం

**ఎల్ఎన్ పేట/ హిరమండలం డిసెంబర్17(వార్త):** సుడా చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి, తొలిసారి పాతపట్నం విచ్చేసిన కొరికాన రవికుమార్‌కు మంగళవారం జనసైనికులు. కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ధనుపురం నుంచి పాతపట్నం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రవికుమార్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, జిల్లా ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతానన్నారు. కార్యక్రమంలో జిల్లా జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కొరికాన భవాని, ఇన్‌చార్జి గేదెల చైతన్య, సలాన శరత్, కూటమి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 27 నుంచి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ

**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సంకల్ప్ ప్రాజెక్టులో భాగంగా ఆసక్తి గల నిరుద్యోగ యువతకు ఔత్సాహిక పారిశ్రామిక శిక్షణ నిర్వహిస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్ తెలిపారు. ఈ శిక్షణ ఎచ్చెర్లలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సాగుతుందన్నారు ఆసక్తి గల 50 మంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణలో భాగంగా వ్యాపార ప్రారంభానికి కావాల్సిన ప్రాథమిక అంశాలు, పరిశ్రమల అనుమతులు, బ్యాంకుల నుంచి సహాయం, సమాచారం, ముద్ర, పీఎంఈజీపీ లోన్స్ పొందడంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. అభ్యర్థులకు పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించి, సర్టిఫికెట్ జారీ చేస్తామన్నారు. ఆసక్తి గల వారు మరిన్ని వివరాల కొరకు 7989177887 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణను విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధి పనుల నిర్వహణ ఇలాగేనా?

**-పోలాకి మండల సిబ్బందిపై ఉపాధి హామీ పీడీ సుధాకర్ ఆగ్రహం**




**పోలాకి, డిసెంబర్ 17(వార్త):** పోలాకి మండలంలో సక్రమంగా జరగని ఉపాధి పనులు, పనుల్లో నిర్వహణ లోపంపై జిల్లా ఉపాధి హామీ పథకం అధికారి బి.సుధాకర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పోలాకి మండల పరిషత్ ప్రాంగణంలో జరిగిన సామాజిక తనిఖీలో మాట్లాడారు. పలు పంచాయతీల్లో జరిగిన పనుల్లో లోపాలను గుర్తించి హెచ్చరించారు. వేతనదారులు ఇతర పట్టణాల్లో ఉన్నప్పటికీ మస్టర్లు వేసి, వేతనాలు చెల్లించినట్లు, సక్రమంగా కొలతలు లేని పనికి వేతనాలు ఇచ్చినట్లు డీఆర్పీలు వెల్లడించగా, క్షేత్ర, సాంకేతిక సహాయకుల నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. నిత్యం పనులను పర్యవేక్షించాలని క్షేత్ర సహాయకులకు స్పష్టం చేశారు. సాంకేతికసహాయకులు, ఈసీ, ఏపీవోలు పనితీరును మెరుగుపరుచుకోవాలని హెచ్చరించారు.

కార్యక్రమం లో ఎంపీడీవో గరిమెళ్ల రవికుమార్, జిల్లా విజిలెన్స్ అధికారి స్వరూపారాణి, ఏపీడీ పంచాది రాధ, ఎస్ఆర్పీ పున్నప్ప నాయుడు, ఏపీవో రమణారావు, పరిషత్ ముఖ్య సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి



**పోలాకి, డిసెంబర్ 17(వార్త):** విశ్రాంత ఉద్యోగులకు ఆర్థిక భరోసాతోనే ఆనందమని విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి కూర్మాపు మధుసూదనరావు అన్నారు.

మంగళవారం సా యంత్రం పోలాకి శాఖా గ్రంథాలయం ప్రాంగణంలో జరిగిన జాతీయ పెన్షనర్స్‌డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

పెన్ష నర్స్, విశ్రాంత ఉద్యోగులసంఘం అభి వృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు ఆదా యపు పన్నును రద్దు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈసంద ర్భంగా విశ్రాంత ఉద్యోగులు దొండంగి నాగులు, సంపతిరావు రంగారావు, సాహుకారి రామారావు, ఇంజరాపు సన్యాసినాయుడు, పప్పుల ధవళంను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో మజ్జి లక్ష్మీనారాయణ, నేతింటి వల్లంనాయుడు, యారబాటి రామారావు, మజ్జి రమణమ్మ, పోలాకి నర్సింనాయుడు, కొర్లన్న చిన్నప్పన్న, బి.ఢిల్లేశ్వరరావు, లక్ష్మణరావు పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాము పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరపాలి

**- సన్నాహక ఏర్పాట్లలో ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 17(వార్త):** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక, యూత్ ఐకాన్ కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు పండగ వాతావరణం లో నిర్వహించా లని పార్టీ శ్రేణులకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపుని చ్చారు. 80అడుగుల రోడ్డులోని కేంద్ర మంత్రి నివాసంలో ఏర్పాట్లపై ఎమ్మెల్యే శంకర్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10:30 గంటలకల్లా ఎన్టీఆర్ మున్సి పల్ మైదానానికి చేరుకోవాలన్నారు. ఆలయాలు, మసీదులు, చర్చిల్లో పూజ లు, అన్నదానాలు, దుస్తుల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించాలని సూచించారు. సుమా రు 5000 మందితో ఎన్టీఆర్ మున్సి పల్ మైదానంలో ఈ వేడుకలు నిర్వహి స్తున్నట్లు చెప్పారు.

కార్యక్రమంలో కళింగ కోమటి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, టీడీపీ నాయకులు చౌదరి బాబ్జీ, అరవల రవీం ద్ర, మాజీ ఎంపీపీ గొండు జగపతి తది తరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**సంతబొమ్మాళి, డిసెంబర్ 17(వార్త):** సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని 60 మంది పేద విద్యార్థులకు కానూరు ఆనందరావు మాస్టారు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో జలుమూరు చిన్నవాడు, పాఠశాల హెచ్ఎం రామారావు, ఎస్ఎంసీ పాఠశాల చైర్మన్ చింతలపూరి అప్పారావు, మెండ అప్పారావు, దాచెట్టి కృష్ణమూర్తి, చల్ల జగ్గారావు, పాఠశాల సిబ్బంది లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, మయూరి శిమ్మన్న, భవాని, రజని, పీఎస్‌కే పావని పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీల నూతన కార్యవర్గం ఎన్నిక



**వంగర, డిసెంబర్ 17(వార్త):** వంగర మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రెడ్డి నాగరాజు, ఉపాధ్యక్షులుగా లెంక ప్రదీప్, పి.ఇందిర, ప్రధాన కార్యదర్శిగా జక్కు సింహాచలం, కోశాధికారిగా జి.దీప్తి, సమన్వయ కార్యదర్శిగా ఎస్.నారాయణ రావు, గౌరవ అధ్యక్షుడిగా ఎస్. దేవరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.త్రినాథరావు, ఈవోపీఆర్‌డీ కెల్ల రామారావు పాల్గొన్నారు.

## కాలువ కోసం కుటుంబంతో సహా ధర్నా..

## పట్టించుకోని అధికారులు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 17(వార్త):** తన సమస్య పరిష్కారం కావడం లేదని ఓ వ్యక్తి కుటుంబంతో సహా సచివాలయం ముందు ధర్నాకు దిగాడు. వివరాలిలా ఉన్నాయి. అనపాన నగేష్ నౌపడ వైయస్సార్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ ఇంటి నుంచి వెళ్లే కాలువను కొందరు కప్పి వేయడంతో మురుగునీరు వెళ్లేందుకు దారి లేదు. దీనిపై ఆయన పంచాయతీ కార్యదర్శి నగేష్‌కి ఫిర్యాదు చేశారు. కానీ సమస్య పరిష్కారం కాలేదు. దీంతో ఆయన గత్యంతరం లేక మంగళవారం సాయంత్రం నౌపడ గ్రామ సచివాలయం ముందు కుటుంబంతో సహా పెట్రోల్ బాటిల్ పట్టుకొని ధర్నా చేపట్టారు. కానీ అధికారులు ఎవరూ పట్టించుకోకుండా సచివాలయానికి తాళాలు వేసి వెళ్లిపోవడం గమనార్హం.

